పంజాబ్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా
జస్టిస్ అశ్వని కుమార్ మిశ్రా ప్రమాణం

చండీగఢ్ : పంజాబ్, హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అశ్వని కుమార్ మిశ్రా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. చండీగఢ్‌లోని లోక్‌భవన్‌లో పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా ఆయనతో ప్రమాణం చేయించారు. జస్టిస్ మిశ్రా జూన్ నుంచి ఈ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైని,గవర్నర్ అషిమ్ కుమార్ ఘోష్, అసెంబ్లీ స్పీకర్ హర్విందర్ కళ్యాణ్, అకాలీ ఎమ్మెల్యే గనీవ్ కౌర్ మజీతియా, పంజాబ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎ.పి. సిన్హాలు హాజరయ్యారు. అయితే జస్టిస్ మిశ్రా నియామకాన్ని వ్యతిరేకించిన పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కార్యక్రమానికి హాజరుకాలేదు.సుప్రీంకోర్టు కొలీజియం జస్టిస్ మిశ్రాను ప్రధాన న్యాయమూర్తిగా నియమించాలని సిఫార్సు చేసిన సుమారు నెల రోజుల తర్వాత కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 5న ఆయన నియామకాన్ని నోటిఫై చేసింది.

విద్యా వ్యవస్థను దెబ్బతీస్తున్న ముఖ్యమంత్రి

- మొన్న ఇంటర్మీడియట్ రద్దు అన్నడు..
- నేడు పాలిటెక్నిక్ విద్యను ప్రమాదంలోకి నెట్టాడు
- ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలు తక్షణమే చెల్లించాలి
- అయోధ్య పురం భూబాధితులకు,
- స్థానిక యువతకు కోచ్ ఫ్యాక్టరీలో ఉద్యోగాలు ఇవ్వాలి
- వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేస్తాం: తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

ఆడపిల్లలను
విద్యకు
దూరం చేయొద్దు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా/కాజీపేట

విద్యా వ్యవస్థను సీఎం రేవంత్ రెడ్డి దెబ్బతీస్తున్నాడని తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఫీ రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడంతో పాటు విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ జిల్లా కేంద్రంలో భారీ ఆందోళన చేపట్టారు. హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి 3కిలోమీటర్ల దూరంలోని హనుమకొండ కలెక్టరేట్ వరకు వేలాదిమంది విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఫీజు పోరుయాత్రతో ఓరుగల్లు నగరం దద్దరిల్లింది. భారీ ర్యాలీగా కలెక్టరేట్ కు చేరుకున్న కవితతో సహ విద్యార్థులను లోపలికి వెళ్లేందుకు పోలీసులు అనుమతించలేదు. విద్యార్థులతో కలిసి కవిత కలెక్టరేట్ మెయిన్ గేట్ వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు. అనంతరం అధికారులు అనుమతించారు. అంబేద్కర్ సర్కిల్‌లో, కలెక్టరేట్ ఎదుట కార్యక్రమాల్లో కవిత మాట్లాడారు. ప్రభుత్వం రూ.13 వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాల్సి ఉందని, వెంటనే ఆ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మొన్న ఇంటర్మీడియట్ వ్యవస్థ రద్దు చేస్తానని అన్నారని.. ఇప్పుడు పాలిటెక్నిక్ విద్యను ప్రమాదంలోకి నెట్టేస్తున్నాడని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల కారణంగా విద్యార్థుల జీవితాలు ఆగమావుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో ఫీజులు చెల్లించకపోవడంతో పేదలు, ఆడబిడ్డలు చదువుకు దురువుతున్నారని తెలిపారు. ప్రొఫెషనల్ కోర్సులు, డిగ్రీలు పూర్తి చేసినా రీ యింబర్స్ మెంట్ బకాయిలు చెల్లించక పోవడంతో కాలేజీల యాజమాన్యాలు వారికి సర్టిఫికెట్లు ఇవ్వక ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తాను శాసన మండలిలో ప్రశ్నించినప్పుడు నెల నెలా ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి మాట తప్పారని మండిపడ్డారు. ఏండ్ల తరబడి బకాయిలు పెట్టడంతో రాష్ట్ర వ్యాప్తంగా చిన్న చిన్న కాలేజీలు మూత పడుతున్నాయన్నారు. ఫీ రీయింబర్స్ మెంట్ పై ఆధారపడి చదువుకునే విద్యార్థుల పరిస్థితి దారుణంగా తయారైందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అటు ప్రజావాణిలో కూడా ఇదే సమస్యతో విద్యార్థులు వస్తున్నారని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వని యాజమాన్యాలతో మాట్లాడి వారికి సర్టిఫికెట్స్ ఇప్పిస్తున్నామని హామీ ఇచ్చారు.

గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ

గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్ల నుంచి పోటీలో ఉంటామని ఆమె తేల్చి చెప్పారు. ఇక్కడ నుంచే టీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభిస్తామన్నారు. తరాలపల్లిలో పార్టీ జెండాను ఆవిష్కరించి కవిత మాట్లాడారు. మెరుగైన విద్య, వైద్యం ప్రజలకు ఉచితంగా అందాలన్నదే తన లక్ష్యమని అన్నారు.

వనవాసం పోయినట్టు అయోధ్యపురం రైతుల పరిస్థితి

అయోధ్యపురం రైతుల పరిస్థితి వనవాసం పోయినట్టుగా ఉందని టీఆర్ఎస్ చీఫ్ కవిత ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం అయోధ్యపురంలోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఆమె సందర్శించారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కారణంగా భూములు కోల్పోతున్న బాధితులందరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. దేవాదాయ శాఖతో పాటు బాధితుల భూములు కలిపి ఉండటంతో గతంలో డీజిల్ ఫ్యాక్టరీ కోసం భూసేకరణ చేసినప్పుడు 90 శాతం తమకు 10 శాతం దేవాదాయ శాఖకు పరిహారం ఇచ్చారని బాధితులు చెప్పారు.

ఇప్పుడు మాత్రం ఎకరాకు రూ.33లక్షల పరిహారం ఇస్తే అందులో తమకు రూ.8లక్షలు మాత్రమే ఇచ్చి మిగతా ఎక్కువ మొత్తం దేవాదాయ శాఖకు అప్పగించారని తెలిపారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలని బాధితులు కోరారు. నిర్వాసితులకు పరిహారంలో న్యాయం జరిగేలా పోరాటం చేస్తామని కవిత వారికి హామీ ఇచ్చారు. రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు కూడా లేఖ రాస్తానని అన్నారు. అనంతరం తరాలపల్లిలోని పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన పూజల్లో కవిత పాల్గొని పూజలు చేశారు.

జనరల్ పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ అయిన **బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆశీలుమెట్ట బ్రాంచి, విశాఖపట్నం,** బ్యాంకింగ్ కంపెనీల (అండర్ టేకింగ్స్ అక్విజిషన్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఆఫ్ అండర్ టేకింగ్స్) చట్టం 1970 ప్రకారం ఏర్పాటు చేయబడిన కార్పొరేట్ సంస్థ, దీని ప్రధాన కార్యాలయం మాండ్వి బరోడా నందు మరియు కార్పొరేట్ కార్యాలయం బరోడా కార్పొరేట్ సెంటర్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (ఈస్ట్) ముంబై-400051 నందు కలదు, మరియు నాకు ఇవ్వబడిన సమాచారం ప్రకారం దీని ద్వారా ప్రజలకు ఇచ్చు నోటీసు ఏమనగా: ఋణగ్రహీత అనగా, **మెస్సర్స్ శ్రీమాత అసెండ్ ఎల్ఎల్‌పి** ప్రాతినిధ్యం వహిస్తున్న భాగస్వాములు **(ఎ) శ్రీ సాహిల్ గుప్తా,** తండ్రి: శంకర్ గుప్తా, **(బి) శ్రీ అశోక్ గుప్తా,** తండ్రి: బన్వారీ లాల్ గుప్తా, **(సి) శ్రీమతి శ్వేత అగర్వాల్,** భర్త: ఇందర్ ప్రకాష్ అగర్వాల్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆశీలుమెట్ట బ్రాంచి నుండి **రూ. 49,00,00,000/- (అక్షరాలా నలభై తొమ్మిది కోట్ల రూపాయలు మాత్రమే)** క్రెడిట్ సౌకర్యాలను పొందియున్నారు. ఈ విషయమై హామీదారులు అనగా, (1) శ్రీ మహేంద్ర కుమార్ అగర్వాల్, (2) శ్రీమతి స్నేహలత అగర్వాల్, (3) శ్రీ నిర్మేష్ గుప్తా మరియు (4) శ్రీ రాజ్ గుప్తా, ఋణం కొరకు భద్రతగా షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తి యొక్క టైటిల్ డీడ్స్ డిపాజిట్ ద్వారా మా జూబ్లీ హిల్స్ బ్రాంచి, హైదరాబాద్ తో సంయుక్తంగా తనఖా సృష్టించారు మరియు అదే ఎస్.ఆర్.ఓ, రంగారెడ్డి ముందు తేదీ 30 సెప్టెంబర్ 2025 నాటి వైడ్ డాక్యుమెంట్ మరియు వైడ్ డాక్యుమెంట్ నెం. 14390/2025 గా రిజిస్టర్ చేయబడినది. స్థిరాస్తి షెడ్యూల్ లో మరింత పూర్తిగా వివరించబడినది.

ఆస్తి షెడ్యూల్

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, గుట్టల బేగంపేట గ్రామం, కావూరి హిల్స్, జీహెచ్ఎంసి పరిధి, శేరిలింగంపల్లి సర్కిల్, జీహెచ్ఎంసి నెం. 1-98/2/41 & 42/12 (కొత్త నెంబర్), (పిటిఐ నెం. 1219995847), పాత మున్సిపల్ నెం. 1-98/2/12 కలిగిన ప్లాట్ నెం. 12 లోని ఆస్తిలో 500 చదరపు గజాలు లేదా 418 చదరపు మీటర్లు విస్తీర్ణం కలిగి, సర్వే నెం.లు. 41 భాగం మరియు నెం. 42 లోని 1 స్టిల్ట్ ఫ్లోర్ + 4 పై అంతస్తులు కలిగి కొత్తగా నిర్మించబడిన భవనము కలిగి ఉన్నది. ఆస్తి (1) శ్రీ మహేంద్ర కుమార్ అగర్వాల్, (2) శ్రీమతి స్నేహలత అగర్వాల్, (3) శ్రీ నిర్మేష్ గుప్తా మరియు (4) శ్రీ రాజ్ గుప్తా పేరు మీద కలదు. **హద్దులు: ఉత్తరం:** 80 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం. 9, **తూర్పు:** ప్లాట్ నెం. 13, **పడమర:** ప్లాట్ నెం. 11.

కావున, ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆశీలుమెట్ట బ్రాంచి, విశాఖపట్నం నకు తనఖా పెట్టబడిన పై ఆస్తికి సంబంధించి ఎవరికైనా ఏవైనా హక్కు / టైటిల్ / ఆసక్తి / అభ్యంతరం, క్లెయిములు మొదలైనవి ఉంటే, వారు తమ దావాను నిరూపించుకోవడానికి అవసరమైన రుజువుతో 10 రోజులలోపు బ్యాంక్ ను సంప్రదించవలసిందిగా ప్రజలకు దీని ద్వారా తెలియజేయడమైనది. 10 రోజులలోపు ఎలాంటి స్పందన రాకపోతే సదరు ఆస్తి ఎటువంటి ఛార్జ్ / క్లెయిమ్ / ఎన్‌కంబ్రెన్స్ నుండి విముక్తి పొందిందని భావించబడుతుంది.

బ్రాంచి వివరాలు / సంప్రదింపు నెం.
అసిస్టెంట్ జనరల్ మేనేజర్,
బ్యాంక్ ఆఫ్ బరోడా, ఆశీలుమెట్ట బ్రాంచి,
4వ లేన్ ద్వారకానగర్, శంకరమఠం రోడ్,
డైమండ్ పార్క్ దగ్గర, విశాఖపట్నం-530016.
సెల్ నెం. 7995565141.
అడ్వకేట్ (పేరు & సంప్రదింపు నెం.)
పి మృత్యుంజయ-అడ్వకేట్,
ప్లాట్ నెం. 302, 2వ అంతస్తు, "పాంపన రెసిడెన్సీ",
డి.నెం. 8-1-103, విద్యానగర్, విశాఖపట్నం-530003.
సెల్ నెం. 8500662304.

RETINA PAINTS LIMITED
CIN: L24232TG2010PLC071018
Regd. Office: Block. 2, 2nd and 3rd Floors,
Survey No. 184 & 185, Opp Ganesh Kaman, Phase V,
IDA, Cherlapally, Medchal Malkajgiri, Telangana-500 051.

16వ వార్షిక సర్వసభ్య సమావేశం , ఇ-ఓటింగ్ సమాచారం మరియు పుస్తక ముగింపు ప్రకటన

ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా తేది.5,సెప్టెంబర్, 2026నాటి ('ది నోటీసు") నోటీసులో పేర్కొన్నట్లుగా వ్యాపార నిర్వహణకు వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి)/ ఇతర ఆడియో-విజువల్ మీన్స్ (వీసి) ద్వారా రెటీనా పెయింట్స్ లిమిటెడ్ ("ది కంపెనీ") యొక్క 16వ వార్షిక సర్వసభ్య సమావేశం ("ఏజిఎం") **బుధవారం, 30, సెప్టెంబర్, 2026న మ.12.30గం.లకు (ఐఎస్టీ)** నిర్వహించబడును. నోటీసులో పేర్కొన్న ప్రత్యేక వ్యాపారనిమిత్తం ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ నిర్వహించబడును.

16వ ఏజిఎం నోటీసుతో పాటుగా 2025-26 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదికను పంపించే బట్వాడా కంపెనీ వారి ద్వారా బట్వాడా చేయబడింది, డైరెక్టర్ల యొక్క రిపోర్టు, ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్స్అనగా 7,సెప్టెంబర్,2026 తేఈన ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా సభ్యులందరికీ అనగా కంపెనీ/ఆర్టీఏ/ డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద నమోదు చేసుకున్న వారికి పంపించడం జరిగింది. ఈ యొక్క కారణం ద్వారా ఏజిఎం నోటీసు మరియు 2025-26 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదికను భౌతికంగా పంపించే ప్రక్రియ డిస్పెన్స్ చేయబడింది.

సభ్యులంతా గమనించాల్సిన విషయం ఏమిటంటే 16వ వార్షిక నివేదిక మరియు 2025-26 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదిక కంపెనీ యొక్క వెబ్‌సైట్ https://wwws.retinapaints.com/investor-relations/announcements/agm/వద్ద మరియు బిఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com వద్ద అందుబాటులో వాంటుంది.

ఏజిఎం సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్

జనరల్ మీటింగ్స్‌పై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ఇండియాచే జారీచేసిన సెక్రటరియల్ స్టాండర్డ్-2 మరియు సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44, సమయానుసారంగా సవరించిన కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20తో చదవగల కంపెనీల చట్టం, 2013 ('ది చట్టం')లోని సెక్షన్ 108ను అనుసరించి, ఏజిఎంలో నిర్వహించబడు వ్యాపారానికి సంబంధించి ఏజిఎం సమయంలో మరియు ఇజిఎంకు ముందు రిమోట్ ఇ-ఓటింగ్ వసతిని కంపెనీ దీని సభ్యులకు కల్పిస్తున్నది, మరియు ఇందు కోసం, ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్‌ను సులభతరం చేయుటకు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ సేవలను కంపెనీ నియమించింది.

ఏజిఎం నోటీసులో పేర్కొన్న నోట్స్‌ను మరియు ప్రత్యేకంగతా ఏజిఎంలో పాల్గొనుటకు సూచనలు, ఏజిఎం సమయంలో రిమోట్ ఇఓటింగ్ ద్వారా ఓటును వినియోగించు విధానం అనుసంచాల్సిందిగా సభ్యులను కోరడమైనది మరియు వీసి/ఓఏవిఎం వసతి ద్వారా పాల్గొంటున్న సభ్యులను చట్టంలోని సెక్షన్ 103 క్రింద కోరం లెక్కించుటకు లెక్కలోకి తీసుకోబడును మరియు దిగువ విషయాలను గమనించగలరు.

ఎ. దిగువ కాలవ్యవధి సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది:

రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభం	ఆదివారం, 27,సెప్టెంబర్,2026న ఉ.9.00గం.లు (ఐఎస్టీకి)
రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు	మంగళవారం, 29, సెప్టెంబర్, 2026న సా.5.00గం.లు (ఐఎస్టీకి)

ఆ తరువాత సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ డిసబుల్ చేయబడును మరియు సదరు తేది మరియు సమయం తరువాత ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటుకు సభ్యులకు అనుమతి వాండదు

బి. కంపెనీ యొక్క సభ్యుల యొక్క రిజిస్టర్ మరియు వాటాల బదిలీ పుస్తకాలు 24,సెప్టెంబర్,2026 తేదీ నుంచి 30,సెప్టెంబర్,2026 తేదీ వరకు (రెండు రోజులు కలుపుకొని) 16వ ఏజిఎం నిర్వహణ నిమిత్తం మూసివేయబడి వాంటాయి.

సి) సోమవారం, 23,సెప్టెంబర్, 2026 ('కటాఫ్ తేదీ') నాటికి భౌతిక లేదా డిమెటీరియలైజ్డ్ రూపంలో కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం యొక్క వారి వాటా నిష్పత్తిలో సభ్యుల ఓటింగ్ హక్కులు ఉంటాయి. సమావేశం సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ సిస్టం వసతి కూడా అందుబాటులో వాంటుంది మరియు సమావేశం ముగిసిన తర్వాత 15 నిమిషాల్లోపు నిలిపివేయబడును. సమావేశం హాజరుకు, సమావేశానికి ముందు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటును వినియోగించని వారికి సమావేశపు సమయంలో వారి ఓటును వినియోగించవచ్చును. తీర్మానంపై ఒక్కసారి ఓటును వినియోగించిను సభ్యుడు, తరువాత దానిని మార్చుటకు అనుమతి వాండదు. కటాఫ్ తేది నాటికి సభ్యుల రిజిస్టర్ / బెనిఫిషియల్ ఓనర్స్ రిజిస్టర్‌లో పేరు రికార్డు కాబడిన వ్యక్తి మాత్రమే, ఏజిఎం సమయంలో ఇఓటింగ్/ ఇజిఎంకు ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్ వసతిని పొందుటకు అనుమతి వాంటుంది. సమావేశానికి ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటును వినియోగించని సభ్యులు కుడాను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా సమావేశానికి హాజరు కావచ్చును కానీ, మళ్లీ సదరు తీర్మానాలపై ఓటుకు అనుమతి వాండదు.

డి) కటాఫ్ తేది అనగా 23,సెప్టెంబర్, 2026 తేదీ నాటికి వాటాలను కలిగియున్న మరియు ఇమెయిల్ ద్వారా ఏజిఎం నోటీసు పంపించిన తర్వాత కంపెనీ యొక్క సభ్యుడిగా మారినా ఎవరైనా వ్యక్తి, ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటును వినియోగించుటకు ఆర్‌టిఏ నుండి యూజర్ ఐడిని పొందవచ్చును.

ఇ) కటాఫ్ తేది నాటికి సభ్యుడిగా లేని వ్యక్తికి సమాచారం నిమిత్తంగామాత్రమే ఏజిఎం నోటీసు పరగణించబడును.

న్యాయమైన మరియు పారదర్శక విధానంలో ఇ-ఓటింగ్ ప్రక్రియను పర్యవేక్షించుటకు స్క్రూటినైజర్‌గా వ్యవహరించుటకు కంపెనీ వారు మెసర్స్ ఎంకెవి & అసోసియేట్స్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీస్ వారిని నియమించడం జరిగింది.

సభ్యులు ఎవరైతే వారి ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేసుకోని వారిని సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి ఇమెయిల్ అడ్రస్‌లను secretarial @retinapaints.com వద్ద కంపెనీ వారికి ఇమెయిల్ అడ్రస్‌లు మరియు మొబైల్ నెంబరుతో రిజిస్టర్ చేసుకోవచ్చును లేదా ఏజిఎం నోటీసు మరియుఇ-ఓటింగ్ సూచనలు స్వీకరించుటకు వారి ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుకు షేర్ సర్టిఫికేట్ కాపీ మరియు ఇమెయిల్ అడ్రస్, మొబైల్ నెంబరు, సెల్ఫ్ అటెస్టెడ్ పాన్ కాపీను అందిస్తూ అభ్యర్థనతో సంకతంచేసిన స్కాన్డ్ కాపీతోపాటుగా btschennai@gmail.com వద్ద కంపెనీస్ రిజిస్ట్రార్, బిటిఎస్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌తో నమోదు చేసుకోవాలి.

సిడిఎస్ఎల్ ఇ-ఓటింగ్ సిస్టం నుండి ఇ-ఓటింగ్ & ఏజిఎం హాజరుకు సంబంధించి ఏవేని ప్రశ్నలు లేదా సమస్యల విషయంలో మీరు helpdesk. evoting@cdslindia.com కు ఇమెయిల్ చేయవచ్చును లేదా 1800225533 పై సంప్రదించవచ్చు. ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ వసతికి సంబంధించిన అన్ని ఫిర్యాదులకు సంబంధించి శ్రీ రాకేష్ దాల్వీ, సీనియర్ మేనేజర్ (సిడిఎస్ఎల్), సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, ఏ వింగ్, 25వ అంతస్తు, మారథన్ ఫ్యూచరెక్స్, మఫత్‌లాల్ మిల్ కాంపౌండ్స్, ఎన్ఎం జోషి మార్గ్, లోయర్ ప్యారెల్ (ఈస్ట్), ముంబయి-400013 వారికి తెలియ జేయవచ్చును లేదా helpdesk.evoting@cdslindia.com కు ఇమెయిల్ చేవయచ్చు లేదా టోల్‌ఫ్రీ నెం.1800 22 55 33 పై కాల్ చేయవచ్చును.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆదేశాల మేరకు
For RETINA PAINTS LIMITED
సం/-
మధు సోలంకి
కంపెనీ సెక్రెటరీ
M NO.: A75333

తేదీ: 07-09-2026
ప్రదేశం: హైదరాబాద్

SPICE LOUNGE FOOD WORKS LIMITED
(Formerly Shalimar Agencies Limited)
CIN: L47410TG1981PLC114084
Registered Office: 5th Floor, Western Dallas Centre, Survey No. 83/1,
Knowledge City, Raidurg, Rangareddy, Madhapur, Hyderabad,
Shaikpet, Telangana - 500081. Website: www.espicelounge.com

45వ వార్షిక సాధారణ సమావేశం మరియు రిమోట్ ఈ-ఓటింగ్ గురించిన నోటీసు

'స్పైస్ లాంజ్ ఫుడ్ వర్క్స్ లిమిటెడ్' సభ్యుల 45వ వార్షిక సాధారణ సమావేశం (AGM), ఆ సమావేశ నోటీసులో పేర్కొన్న అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునేందుకు, 2026 సెప్టెంబర్ 30వ తేదీ బుధవారం నాడు సాయంత్రం 4:00 గంటలకు వీడియో కాన్ఫరెన్సింగ్ (VC) లేదా ఇతర ఆడియో-విజువల్ మాధ్యమాల (OAVM) ద్వారా నిర్వహించబడుతుందని ఇందుమూలంగా తెలియజేయడమైనది. వర్తించే నిబంధనల ప్రకారం, కంపెనీ లేదా డిపాజిటరీల వద్ద తమ ఈ-మెయిల్ చిరునామాలను నమోదు చేసుకున్న సభ్యులకు, 2026 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికతో పాటు AGM నోటీసును కంపెనీ ఎలక్ట్రానిక్ విధానంలో పంపింది. అలాగే, కంపెనీ లేదా డిపాజిటరీల వద్ద ఈ-మెయిల్ చిరునామాలు నమోదు చేసుకోని సభ్యులకు, 2026 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరపు వార్షిక నివేదికను పొందగలిగే వెబ్-లింక్‌ను తెలియజేస్తూ కంపెనీ ఒక లేఖను పంపింది.

రిమోట్ ఈ-వోటింగ్ సదుపాయం

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108 (దీనిని కంపెనీల (నిర్వహణ మరియు పరిపాలన) నియమాలు, 2014లోని రూల్ 20 మరియు SEBI (లిస్టింగ్ బాధ్యతలు మరియు బహిర్గతం చేసే అవసరాలు) నిబంధనలు, 2015లోని రెగ్యులేషన్ 44తో కలిపి చదవాలి) ప్రకారం, కంపెనీ తన సభ్యులకు 'సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్' (CDSL) ద్వారా రిమోట్ ఈ-వోటింగ్ సదుపాయాన్ని కల్పిస్తోంది. రిమోట్ ఈ-వోటింగ్ సదుపాయం ఈ క్రింది విధంగా ప్రారంభమవుతుంది:

రిమోట్ ఈ-వోటింగ్ ప్రారంభం:
2026 సెప్టెంబర్ 27న ఉదయం 10:00 గంటలకు.
రిమోట్ ఈ-వోటింగ్ ముగింపు:
2026 సెప్టెంబర్ 29న సాయంత్రం 5:00 గంటలకు.

రిమోట్ ఈ-వోటింగ్ ద్వారా ఓటు వేయడానికి సభ్యుల అర్హతను నిర్ణయించే కట్-ఆఫ్ తేదీ 2026 సెప్టెంబర్ 23. కట్-ఆఫ్ తేదీ నాటికి భౌతిక లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో షేర్లను కలిగి ఉన్న సభ్యులు ఎలక్ట్రానిక్ పద్ధతిలో తమ ఓటును వేయడానికి అర్హులు. సాయంత్రం5:00 గంటల తర్వాత CDSL ద్వారా రిమోట్ ఈ-వోటింగ్ సదుపాయం నిలిపివేయబడుతుంది. 29 సెప్టెంబర్, 2026న. రిమోట్ ఈ-వోటింగ్ ద్వారా ఇప్పటికే తమ ఓటును నమోదు చేసిన సభ్యులు VC/ OAVM ద్వారా ఏజీఎంకి హాజరుకావచ్చు, కానీ ఏజీఎం సమయంలో మళ్లీ ఓటు వేయడానికి వారికి అర్హత ఉండదు. సభ్యులు సిడిఎస్ఎల్ వెబ్‌సైట్ www.evotingindia.com ద్వారా రిమోట్ ఈ-వోటింగ్ సదుపాయాన్ని పొందవచ్చు. ఏజీఎం నోటీసు మరియు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదిక కంపెనీ వెబ్‌సైట్ www.espicelounge.com లోనూ, అలాగే స్టాక్ ఎక్స్ఛేంజీలు మరియు CDSL వెబ్‌సైట్లలోనూ అందుబాటులో ఉన్నాయి. రిమోట్ ఈ-వోటింగ్‌కు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే, ఏజీఎం నోటీసులో పేర్కొన్న వివరాల ప్రకారం సభ్యులు కంపెనీని లేదా CDSLని సంప్రదించవచ్చు.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఆదేశానుసారం
SPICE LOUNGE FOOD WORKS LIMITED తరపున
(గతంలో షాలిమార్ ఏజెన్సీస్ లిమిటెడ్)

సం/-
మోహన్ బాబు కర్జెలా
చైర్‌పర్సన్/డైరెక్టర్
DIN: 08570948

తేదీ: 08-09-2026
ప్రదేశం : హైదరాబాద్

చర్చి వేడుకల్లో బాణసంచా పేలుడు - 10 మంది మృతి

మెక్సికో : మెక్సికోలోని టెమాస్కాల్సింగో పట్టణంలో ఒక మతపరమైన ఉత్సవంలో చోటుచేసుకున్న విషాద ఘటన స్థానికంగా కలకలం రేపింది. సువెస్ట్రా సెనరో డి లా లూజ్ చర్చి సమీపంలో నిర్వహించ తలపెట్టిన బాణసంచా ప్రదర్శన కోసం పటాకుల సామగ్రిని భద్రపరిచారు. అయితే, కార్యక్రమం ప్రారంభం కావడానికి కొద్ది సమయం ముందు ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించి 10 మంది దుర్మరణం పాలవగా, మరో 64 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘోర ప్రమాదం వేడుకను వీక్షించేందుకు విచ్చేసిన వందలాది మంది సందర్శకులను భయాందోళనకు గురిచేసింది. పేలుడు ధాటికి సమీపంలో ఉన్న కాంపౌండ్ గోడ కూలిపోవడంతో దాని శిథిలాలు స్థానికులపై పడి పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనలో గాయపడిన 64 మందిలో ఇద్దరు స్థానిక మత గురువులు (ఫాదర్లు) కూడా ఉన్నట్లు బిషప్ ధ్రువీకరించారు.సమాచారం అందుకున్న వెంటనే రెస్క్యూ టీమ్‌లు రంగంలోకి దిగి బాధితులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించాయి.

విచారణ చేపట్టిన అధికారులు ...

మెక్సికో అటార్నీ జనరల్ కార్యాలయం ఈ ప్రమాదంపై అధికారిక దర్యాప్తును ప్రారంభించింది. బాణసంచా నిల్వలో వహించిన నిర్లక్ష్యం లేదా భద్రతా లోపాలు ప్రమాదానికి కారణమా అన్న కోణంలో అధికారులు ఆధారాలు సేకరిస్తున్నారు. మెక్సికోలో జరిగే వీధి ఉత్సవాలు, మతపరమైన పండుగల్లో బాణసంచా వినియోగం విస్తృతంగా ఉన్నప్పటికీ, సరైన రక్షణ చర్యలు పాటించకపోవడం వల్ల ఇలాంటి దారుణాలు పునరావృతమవుతున్నాయని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు తాజాగా ఘటనతో మరోసారి మతపరమైన వేడుకల్లో బాణసంచా వినియోగంపై భద్రతా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే కార్యక్రమాల్లో పటాకుల నిల్వ, నిర్వహణ విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని ప్రమాదం చెబుతోంది. టెమాస్కాల్సింగోలో జరిగిన ఈ విషాద ఘటనలో మృతుల కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పేలుడుకు అసలు కారణం దర్యాప్తు పూర్తయిన తర్వాతే వెల్లడయ్యే అవకాశం ఉంది.

36 వేల అడుగుల ఎత్తులో విమానం ఇంజన్ నిలిపివేత

కొచ్చి : 36 వేల అడుగుల ఎత్తులో ప్రయాణిస్తున్న విమానం ఇంజన్‌లో ఆయిల్ పరిమాణం వేగంగా తగ్గిపోవడంతో పైలట్లు ఆ ఇంజన్‌ను నిలిపివేశారు. కొచ్చి నుంచి అబుదాబికి వెళ్తున్న ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ బోయింగ్ 737 (ఐఎక్స్ 415)లో సోమవారం ఈ ఘటన చోటుచేసుకుంది. ఇంజన్-1లో ఆయిల్ పరిమాణం తగ్గడంతో అప్రమత్తమైన పైలట్లు విమానాన్ని అబుదాబికి తీసుకెళ్లకుండా కొచ్చికి తిరిగి మళ్లించారు. టేకాఫ్ అయిన సుమారు 50 నిమిషాల తర్వాత సమస్యను గుర్తించిన సిబ్బంది పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించారు. అనంతరం ఇంజన్-1 ఆయిల్ ప్రెజర్ ప్రమాదకర స్థాయికి పడిపోవడంతో నాన్-నార్మల్ చెక్‌లిస్ట్ ప్రకారం ఇంజన్‌ను నిలిపివేశారు.

MIDWEST LIMITED
CIN: L14102TG1981PLC003317
Regd. Office : Level 19, Wing A, Sky One, Prestige Skytech, Financial District, Nanakramguda, Telangana, India-500032.
Phone No. 040-40733000
Email : info@midwest.in, Web : www.midwest.in

45వ వార్షిక సాధారణ సమావేశంమరియు ఈ-ఓటింగ్ గురించిన సమాచారం

మిడ్‌వెస్ట్ లిమిటెడ్ ("కంపెనీ") సభ్యుల **45వ వార్షిక సాధారణ సమావేశం,** 45వ ఏజీఎం నోటీసులో పేర్కొన్న అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునేందుకు, **సోమవారం, సెప్టెంబర్ 28, 2026**న **ఉదయం 11:00 గం.లకు** వీడియో కాన్ఫరెన్సింగ్ ("VC") లేదా ఇతర ఆడియో-విజువల్ మాధ్యమాల ("OAVM") ద్వారా నిర్వహించబడుతుందని దీని ద్వారా తెలియజేయడమైనది. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన జనరల్ సర్క్యులర్ నం. 09/2024 (తేదీ: సెప్టెంబర్ 19, 2024) మరియు SEBI సర్క్యులర్ నం. SEBI/HO/CFD/CFD-POD-2/P/CIR/2024/133 (తేదీ: అక్టోబర్ 3, 2024) ప్రకారం; కంపెనీలు తమ వార్షిక సాధారణ సమావేశాలను VC లేదా OAVM ద్వారా నిర్వహించడానికి అనుమతి లభించింది. ఈ ప్రక్రియ కంపెనీల చట్టం 2013 మరియు సెబీ (లిస్టింగ్ బాధ్యతలు మరియు బహిర్గతం చేసే అవసరాలు) నిబంధనలు, 2015లోని సంబంధిత నిబంధనలకు అనుగుణంగా ఉంటుంది.

పైన పేర్కొన్న సర్క్యులర్ల ప్రకారం, **ఆగస్టు 28, 2026** నాటికి కంపెనీ ఈక్విటీ షేర్లను కలిగి ఉండి, కంపెనీ / డిపాజిటరీ పార్టిసిపెంట్లు / రిజిస్ట్రార్ మరియు షేర్ బదిలీ ఏజెంట్ వద్ద తమ ఈ-మెయిల్ చిరునామాలను నమోదు చేసుకున్న సభ్యులకు మాత్రమే, 45వ ఏజీఎం నోటీసు మరియు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదిక **సెప్టెంబర్ 06, 2026**న ఎలక్ట్రానిక్ విధానంలో పంపబడ్డాయి. SEBI (లిస్టింగ్ బాధ్యతలు మరియు బహిర్గతం చేసే అవసరాలు) నిబంధనలు, 2015లోని నిబంధన 36(1)(ఎ) ప్రకారం, కంపెనీ/రిజిస్ట్రార్ & షేర్ బదిలీ ఏజెంట్ (RTA) లేదా డిపాజిటరీ వద్ద తమ ఈ-మెయిల్ చిరునామాలను నమోదు చేసుకోని వాటాదారులకు, వార్షిక నివేదికకు సంబంధించిన పూర్తి వివరాలు లభించే వెబ్-లింక్ (ఖచ్చితమైన పాత్‌తో సహా) కలిగిన లేఖ పంపబడింది.

45వ వార్షిక సాధారణ సమావేశం నిర్వహణకు సంబంధించిన నోటీసు మరియు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదిక, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ 'NSDL') వెబ్‌సైట్ www.evoting.nsdl.com మరియు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్లు అయిన BSE లిమిటెడ్ www.bseindia.com మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ www.nseindia.com లలో అందుబాటులో ఉన్నాయి. సభ్యులు కేవలం VC/OAVM (వీడియో కాన్ఫరెన్సింగ్/ఆడియో-విజువల్ మీన్స్) సదుపాయం ద్వారా మాత్రమే AGMకి హాజరుకాగలరు మరియు పాల్గొనగలరు.

ఏజీఎం నోటీసులో పేర్కొన్న అంశాలపై సభ్యులు ఎలక్ట్రానిక్ పద్ధతిలో ("రిమోట్ ఈ-వోటింగ్") తమ ఓటును వేసే సదుపాయాన్ని కల్పించడం పట్ల కంపెనీ సంతోషిస్తోంది. రిమోట్ ఈ-వోటింగ్ ప్రక్రియ **2026 సెప్టెంబర్ 25న ఉదయం 9:00 గం.లకు** ప్రారంభమై, **2026 సెప్టెంబర్ 27న సాయంత్రం 5:00 గం.లకు** ముగుస్తుంది. ఈ వ్యవధిలో, **2026 సెప్టెంబర్ 21** ('కట్-ఆఫ్ తేదీ') నాటికి భౌతిక లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో షేర్లను కలిగి ఉన్న సభ్యులు ఏజీఎంకి ముందే రిమోట్ ఈ-వోటింగ్ ద్వారా తమ ఓటును వేయవచ్చు. ఆ తర్వాత ఓటింగ్ కోసం NSDL ద్వారా రిమోట్ ఈ-వోటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడుతుంది. ఒకసారి సభ్యుడు ఏదైనా తీర్మానంపై ఓటు వేసిన తర్వాత, దానిని తదుపరి సమయంలో మార్చుకోవడానికి అనుమతి ఉండదు. కట్-ఆఫ్ **తేదీ అంటే 2026 సెప్టెంబర్ 21** నాటికి కంపెనీ యొక్క చెల్లింపు ఈక్విటీ షేర్ మూలధనంలో సభ్యులు కలిగి ఉన్న వాటాకు అనుగుణంగా వారి ఓటింగ్ హక్కులు ఉంటాయి.

కట్-ఆఫ్ తేదీ **అంటే 2026 సెప్టెంబర్ 21** నాటికి సభ్యుల రిజిస్టర్‌లో లేదా డిపాజిటరీల వద్ద నిర్వహించబడే లబ్ధిదారుల రిజిస్టర్‌లో పేరు నమోదైన వ్యక్తులు మాత్రమే రిమోట్ ఈ-వోటింగ్ సదుపాయాన్ని లేదా సమావేశం సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ వ్యవస్థ ద్వారా ఓటు వేసే సదుపాయాన్ని పొందేందుకు అర్హులు.

ఏజీఎంకి హాజరుకావడం లేదా ఈ-వోటింగ్ వ్యవస్థ ద్వారా ఓటు వేయడం గురించి మీకు ఏవైనా సందేహాలు లేదా సమస్యలు ఉంటే, మీరు www.evoting.nsdl.com లోని 'హెల్ప్' విభాగంలో అందుబాటులో ఉన్న 'తరచుగా అడిగే ప్రశ్నలు' మరియు ఈ-వోటింగ్ మాన్యువల్‌ను చూడవచ్చు; లేదా evoting@nsdl.com కు ఈమెయిల్ చేయవచ్చు లేదా 022-4886 7000 నంబర్‌కు కాల్ చేయవచ్చు.

For **Midwest Limited**
SD/-
K. Achyutanand Reddy
Company Secretary

Place : Hyderabad
Date : September 07, 2026

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Bank | **బ్రాంచ్ ఆఫీసు:** ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హెూసర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/ రుణ ఖాతా నెంబర్	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనతా తేదీ	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	సంతోష్ వుటుకూరి/ సకిలం విద్య/ LBHYD00003094575/ TBHYD00006600506	షెడ్యూల్ 'ఎ' (అపార్ట్‌మెంట్ వివరాలు): 'ఎమరాల్డ్ హైట్స్' భవనంలోని ఐదవ అంతస్తులో, బ్లాక్ 'డి'లో ఉన్న ఫ్లాట్ నం. 506ఎ (పాక్షికంగా పూర్తి చేయబడినది). దీని నిర్మాణ విస్తీర్ణం 746 చదరపు అడుగులు మరియు ఉమ్మడి విస్తీర్ణం 201 చదరపు అడుగులు; అలాగే సుమారు 120 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఒక కేటాయించిన కార్ పార్కింగ్ స్థలం (నం. C1 D 55) దీనికి అనుబంధంగా ఉన్నాయి. మొత్తం 10 ఎకరాల 20 గుంటల భూమిలో, ఈ ఫ్లాట్‌కు 34.1 చదరపు గజాల భూమిలో అవిభాజ్య వాటా వర్తిస్తుంది. ఈ భవనం సర్వే నం. 1106 (పి), ఘనాపూర్ హ్యామ్లెట్ (ఏదులాబాద్ గ్రామం), ఘనాపూర్ గ్రామ పంచాయతీ, ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా పరిధిలో ఉంది. మొత్తం భూమి (10 ఎకరాల 20 గుంటలు) సరిహద్దులు: ఉత్తరం – సర్వే నం. 1106(పి) & 1107(పి) లోని భూమి; దక్షిణం – కొర్రెముల గ్రామ సరిహద్దు; తూర్పు – సర్వే నం. 1106(పి), 1105 & 1108 లోని భూమి; పడమర – రోడ్డు మరియు సర్వే నం. 1106(పి) లోని భూమి. ఐదవ అంతస్తులోని ఫ్లాట్ నం. 506ఎ సరిహద్దులు: ఉత్తరం – ఓపెన్ టు స్కై ఉన్న ఖాళీ స్థలం; దక్షిణం – ఫ్లాట్ నం. 506బి; తూర్పు – కారిడార్; పడమర – ఓపెన్ టు స్కై ఉన్న ఖాళీ స్థలం. పైన పేర్కొన్న విధంగా మాత్రమే ఈ ఫ్లాట్‌కు సంబంధించిన హక్కులు కల్పించబడ్డాయి; దీనికి వెలుపల లేదా బయటి భాగాలపై ఎటువంటి హక్కులు ఉండవు. మొత్తం 10 ఎకరాల 20 గుంటల భూమిలో 34.1 చదరపు గజాల అవిభాజ్య వాటా మరియు దానిపై ఉన్న నిర్మాణం ఈ దస్తావేజు ద్వారా బదిలీ చేయబడుతున్నాయి. / లాంఛనప్రాయ స్వాధీనతా తేదీ: 02-09-2026.	30-05-2026 Rs. 28,96,489.12/-	హైదరాబాద్
2.	బాషబోయిన లక్ష్మీ ప్రసాద్/ చుకుల శ్రీముఖి/ LBHYD00005250286	ఆస్తి వివరాలు: షెడ్యూల్ 'ఎ' ఆస్తి – నరేన్స్ గార్డేనియా అని పిలువబడే నివాస భవనం, ఇది సర్వే నంబర్లు 13 మరియు 14లోని ప్లాట్ నంబర్ 57లో నిర్మించబడింది. దీని విస్తీర్ణం 300.00 చదరపు గజాలు (లేదా 250.8 చదరపు మీటర్లు). ఇది మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మల్కాజ్‌గిరి మండలం మరియు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కాప్రా సర్కిల్ పరిధిలోని అమ్ముగూడ గ్రామం, వల్లువర్ నగర్, హస్తినాపురి కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వద్ద ఉంది. సరిహద్దులు: ఉత్తరాన – ప్లాట్ నంబర్ 64; దక్షిణాన – 30 అడుగుల వెడల్పు గల రహదారి; తూర్పున – ప్లాట్ నంబర్ 56; పడమరన – ప్లాట్ నంబర్ 58. **షెడ్యూల్ 'బి'** ఆస్తి (విక్రయించబడుతున్నది) – "నరేన్స్ గార్డేనియా" నివాస భవనంలోని నాలుగవ అంతస్తులో ఉన్న సెమీ-ఫినిష్ (పాక్షికంగా పూర్తి చేయబడిన) నివాస ఫ్లాట్ నంబర్ 401. దీని బిల్ట్-అప్ విస్తీర్ణం 2000 చదరపు అడుగులు (కామన్ ఏరియాలతో సహా) మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో కార్ పార్కింగ్ కోసం 100 చదరపు అడుగుల స్థలం ఉన్నాయి. దీనితో పాటు, ప్లాట్ నంబర్ 57 (సర్వే నంబర్లు 13 మరియు 14) మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మల్కాజ్‌గిరి మండలం మరియు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కాప్రా సర్కిల్ పరిధిలోని అమ్ముగూడ గ్రామం, వల్లువర్ నగర్, హస్తినాపురి కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, మొత్తం విస్తీర్ణం 300.0 చదరపు గజాల స్థలంలో, 75.0 చదరపు గజాల (లేదా 62.7 చదరపు మీటర్ల) అవిభాజ్య అనుపాత వాటా కూడా ఇందులో చేరి ఉంటుంది. సరిహద్దులు: ఉత్తరాన – ఓపెన్ టు స్కై ఉన్న ఖాళీ స్థలం; దక్షిణాన – ఓపెన్ టు స్కై ఉన్న ఖాళీ స్థలం; తూర్పున – కారిడార్ మరియు మెట్ల దారి; పడమరన – ఓపెన్ టు స్కై ఉన్న ఖాళీ స్థలం. లాంఛనప్రాయ స్వాధీనతా తేదీ : 02-09-2026.	30-05-2026 Rs. 16,35,836.83/-	హైదరాబాద్
3.	కమలమ్మ గజ్జెల్లి/ గజ్జెల్లి లక్ష్మీ నారాయణ/ LBHYD00005137912	రుణ పత్రం/ఆస్తి పత్రంలో వివరించినట్లుగా: సర్వే నంబర్లు 874/సి, 874/డి, 874/ఇ, 874/ఎఫ్ మరియు 874/జి లలో ఉన్న 103 చదరపు గజాల (లేదా 86 చదరపు మీటర్ల) విస్తీర్ణం కలిగిన ఖాళీ ప్లాట్ నం. 58; ఇది ఘట్‌కేసర్ మండలం, రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ ఎస్ఆర్ఓ పరిధిలోని చౌదరిగూడ (కొర్రెమల్ గ్రామం, చౌదరిగూడ గ్రామ పంచాయతీ) వద్ద ఉంది. దీని సరిహద్దులు: ఉత్తరాన – ప్లాట్ నం. 57; దక్షిణాన – ప్లాట్ నం. 59; తూర్పున – పక్కన ఉన్న భూమి; పడమరన – 25 అడుగుల వెడల్పు గల రహదారి. / లాంఛనప్రాయ స్వాధీనతా తేదీ: 02-09-2026.	30-05-2026 Rs. 25,28,030.01/-	హైదరాబాద్
4.	కొలచిన బాలాజీ/ అనురాధ కొలచిన/ TBHYD00006447582	ఆస్తి వివరాలు: "విస్టా క్యాజిల్" లోని పాక్షికంగా పూర్తయిన ఫ్లాట్ నం. 303 (మూడవ అంతస్తు); దీనికి సంబంధించిన అవిభక్త భూ వాటా 43.60 చదరపు గజాలు (మొత్తం 878.0 చదరపు గజాలలో); ప్లింత్ ఏరియా 1312.0 చదరపు అడుగులు (కామన్ ఏరియా మరియు కార్ పార్కింగ్‌తో సహా); ఇది సర్వే నం. 163/పార్ట్‌లోని "NJR & KLR నగర్" (LP No.07/MP2/PLG/HMDA/2014) లో, మేడ్చల్ గ్రామం, మేడ్చల్ మున్సిపాలిటీ, మేడ్చల్ మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా (తెలంగాణ) వద్ద ఉంది. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరాన – లిఫ్ట్ & ఓపెన్ టు స్కై ఉన్న ఖాళీ స్థలం; దక్షిణాన – ఓపెన్ టు స్కై; తూర్పున – ఓపెన్ టు స్కై; పడమరన – కారిడార్ & మెట్ల దారి. భూమి సరిహద్దులు: ఉత్తరాన – సర్వే నం. 163/పార్ట్‌లోని యజమానులకు చెందిన మిగిలిన భూమి (మొత్తం 25.05 గుంటలలో); దక్షిణాన – NJR KLR నగర్ యొక్క ఓపెన్ పార్కింగ్ & క్లబ్ హౌస్; తూర్పున – సర్వే నం. 163/పార్ట్‌లోని భూమిలో కొంత భాగం (మొత్తం 25.05 గుంటలలో); పడమరన – ప్రస్తుతం ఉన్న 40 అడుగుల వెడల్పు గల రహదారి. / లాంఛనప్రాయ స్వాధీనతా తేదీ: 02-09-2026.	15-05-2026 Rs. 27,92,580.87/-	హైదరాబాద్

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడింది, ఒకవేళ బకాయిల చెల్లింపులో విఫలమైనట్టయితే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తర్వాత తాకట్టుపెట్టిన ఆస్తులను విక్రయించబడును.

తేదీ: 08 సెప్టెంబర్, 2026, ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ కొరకు

TCI EXPRESS
LEADER IN EXPRESS

TCI EXPRESS LIMITED
CIN: L62200TG2008PLC061781
రిజిస్టర్డ్ కార్యాలయం: ఫ్లాట్ నెంబర్లు 306 &307, 3వ అంతస్తు,1-8-271 నుంచి 273, అశోకా భూపాల్ ఛాంబర్స్, ఎస్.పి. రోడ్డు, సికింద్రాబాద్-500 003, తెలంగాణ
కార్పొరేట్ కార్యాలయం: ప్లాట్ నెం.84, 3వ అంతస్తు, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, సెక్టర్-32, గురుగ్రామ్-122 001
Tel.: + 91 124 2384090-94, **E-mail:** secretarial@tciexpress.in, **Website:** www.tciexpress.in

మా విలువైన వాటాదారుల పరిశీలన కొరకు

పెట్టుబడిదారుల విద్యా మరియు రక్షణ నిధి (IEPF) అథారిటీకి ఈక్విటీ షేర్ల బదిలీ. కంపెనీల చట్టం, 2013 ('చట్టం') మరియు [IEPF అథారిటీ (అకౌంటింగ్, ఆడిట్, బదిలీ మరియు వాపసు) నియమాలు, 2016] ('IEPF నియమాలు') నిబంధనల ప్రకారం, వరుసగా ఏడు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం డివిడెండ్ చెల్లించబడకుండా లేదా క్లెయిమ్ చేయబడకుండా ఉన్న ఈక్విటీ షేర్లు IEPF అథారిటీ యొక్క డీమ్యాట్ ఖాతాకు బదిలీ చేయబడతాయని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

తదనుగుణంగా, 2019-20 ఆర్థిక సంవత్సరంలో ప్రకటించిన మధ్యంతర డివిడెండ్‌కు సంబంధించి చెల్లించబడని లేదా క్లెయిమ్ చేయబడని ఈక్విటీ షేర్లు **డిసెంబర్ 11, 2026**న IEPF అథారిటీకి బదిలీ చేయబడతాయి. చట్టం మరియు IEPF నియమాల అవసరాలకు కట్టుబడి, ప్రతిపాదిత బదిలీకి ముందు చెల్లించబడని లేదా క్లెయిమ్ చేయబడని డివిడెండ్‌ను క్లెయిమ్ చేసుకునే అవకాశాన్ని సంబంధిత వాటాదారులకు కల్పిస్తూ, వారికి వ్యక్తిగత నోటీసులు మరియు రిమైండర్‌లు పంపబడుతున్నాయి.

వాటాదారులు తమ డివిడెండ్ మరియు ఈక్విటీ షేర్లపై లభించే అన్ని ప్రయోజనాలతో సహా వాటిని **నవంబర్ 30, 2026** లోపు కంపెనీకి దరఖాస్తు చేసుకోవడం ద్వారా క్లెయిమ్ చేసుకోవాలని మరోసారి విజ్ఞప్తి చేయడమైనది. పైన పేర్కొన్న తేదీల తర్వాత చేసిన ఏ క్లెయిమ్ అయినా చెల్లనిదిగా పరిగణించబడుతుంది మరియు రికార్డులోకి తీసుకోబడదు. ఆ తర్వాత కంపెనీపై ఎటువంటి క్లెయిమ్ చెల్లదు. క్లెయిమ్ చేయని డివిడెండ్ మరియు సదరు డివిడెండ్‌కు సంబంధించిన ఈక్విటీ షేర్లను, IEPF నిబంధనలలో నిర్దేశించిన విధానాన్ని అనుసరించిన తర్వాత, IEPF అథారిటీ నుండి తిరిగి క్లెయిమ్ చేసుకోవచ్చని వాటాదారులు గమనించగలరు. కంపెనీ అటువంటి వాటాదారుల పూర్తి వివరాలను తన వెబ్‌సైట్ www.tciexpress.inలో కూడా అప్‌లోడ్ చేసింది.

భౌతిక సెక్యూరిటీల బదిలీ మరియు డీమెటీరియలైజేషన్ కోసం ప్రత్యేక విండో

గతంలో జారీ చేసిన నోటీసులకు కొనసాగింపుగా మరియు జనవరి 30, 2026 నాటి సెబీ సర్క్యులర్ ప్రకారం, ఏప్రిల్ 01, 2019కి ముందు కొనుగోలు చేసిన/అమ్మిన భౌతిక సెక్యూరిటీల బదిలీ అభ్యర్థనలను తిరిగి దాఖలు చేయడానికి మరియు డీమెటీరియలైజేషన్ కోసం ఫిబ్రవరి 04, 2027 వరకు ఒక ప్రత్యేక విండో అందుబాటులో ఉంది. గతంలో వారి అభ్యర్థనలు తిరస్కరించబడిన, తిరిగి పంపబడిన లేదా ప్రాసెస్ చేయబడని అర్హులైన వాటాదారులు ఈ కాలంలో అవసరమైన పత్రాలను సమర్పించవచ్చు. ఈ విండో కింద బదిలీ చేయబడిన సెక్యూరిటీలు డీమ్యాట్ రూపంలో మాత్రమే జమ చేయబడతాయి మరియు బదిలీ రిజిస్ట్రేషన్ తేదీ నుండి ఒక సంవత్సరం లాక్-ఇన్‌కు లోబడి ఉంటాయి.

ప్రత్యేక విండో కింద అర్హత ప్రమాణాలు			
బదిలీ దస్తావేజు అమలు తేదీ	2019 ఏప్రిల్ 1కి ముందు బదిలీ కోసం సమర్పించిన బదిలీ పత్రం	అసలు షేర్ సర్టిఫికేట్ అందుబాటులో	ప్రత్యేక వెసులుబాటు కింద అర్హత
Before April 01, 2019	No (it is fresh lodgement)	Yes	Yes
Before April 01, 2019	Yes (Rejected/Returned earlier)	Yes	Yes
Before April 01, 2019	Yes	No	No
Before April 01, 2019	No	No	No

కంపెనీ యొక్క కొనసాగుతున్న ప్రయత్నాలలో భాగంగా, చెల్లించని/క్లెయిమ్ చేయని డివిడెండ్(లు) ఉన్న మరియు/లేదా ఎవరి KYC (PAN, నామినేషన్, చిరునామా, సంప్రదింపు వివరాలు, బ్యాంక్ ఖాతా మరియు నమూనా సంతకంతో సహా) అప్‌డేట్ చేయబడలేదో, అటువంటి వాటాదారులు అవసరమైన లాంఛనాలను వీలైనంత త్వరగా పూర్తి చేయవలసిందిగా అభ్యర్థించడమైనది. సంబంధిత సర్క్యులర్‌లు, ఫారమ్‌లు మరియు వివరణాత్మక సూచనలు RTA వెబ్‌సైట్ www.kfintech.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.tciexpress.in లలో అందుబాటులో ఉన్నాయి. వాటాదారులు తమ అభ్యర్థనలను, అవసరమైన పత్రాలతో పాటు, క్రింద అందించిన వివరాల ప్రకారం సమర్పించవచ్చు:

పేరు	కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆర్‌టిఏ)	టిసిఐ ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ (ది కంపెనీ)
చిరునామా	సెలీనియం టవర్ బి, ప్లాట్ 31-32, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, హైదరాబాద్-500032	ప్లాట్ నం. 84, 3వ అంతస్తు, సెక్టర్ 32, ఇన్‌స్టిట్యూషనల్ ఏరియా, గురుగ్రామ్-122001
Contact	Tel: +91-040-67161524	Tel: +91 124 238 4090-94
E-mail	einward.ris@kfintech.com	secretarial@tciexpress.in

For **TCI Express Limited**
ప్రియాంక
కంపెనీ సెక్రెటరీ & కాంప్లియన్స్ అధికారి

ప్రదేశం: గురుగ్రామ్
తేది: సెప్టెంబర్ 07, 2026